# బతుకమ్మ చీరెలు వచ్చేశాయ్..

- ఒకటి, రెండు రోజుల్లో గ్రామాల వారీగా పంపిణీకి శ్రీకారం
- తొలి విడతలో 17 వేల మందికి అందజేసేలా ప్రణాళిక

ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: బీఆర్ఎస్ సర్కారు ఏటా మహిళలకు అందజేసే బతుకమ్మ చీరెలు ఖమ్మం రూరల్ మండలానికి చేరాయి. సంబంధిత అధికారులు ఆయా గ్రామాలకు నిర్దేశించిన విధంగా మంగళవారం చేరవేశారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిల్వ ఉంచిన చీరెలను ఆయా గ్రామాల రేషన్ షాపుల డీలర్లకు అందజేశారు. మండలంలో మొత్తం 40 రేషన్‌షాపుల ద్వారా చీరెలను అందజేయనున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం.. మండలంలో మొత్తం 85 శాతం మంది మహిళలకు గాను 25,101 చీరెలను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా పంపిణీ ప్రారంభం కానుండడంతో మండలంలో తొలి విడతలో 17,649 మందికి చీరెలను అందజేయనున్నారు. ఈ నెల 14 నుంచి బతుకమ్మ పండుగ సంబురాలు ప్రారంభం కానున్నాయి. దీంతో సద్దుల బతుకమ్మకు ముందుగానే ప్రతి మహిళకు ప్రభుత్వ కానుకగా చీరెను అందించేందుకు అధికారులు చర్యలను వేగవంతం చేశారు. అత్యధికంగా పెద్దతండా పంచాయతీలో సుమారు 3 వేల మందికి తొలివిడతలో చీరెల పంపిణీ జరగనున్నది.


చీరెలను పరిశీలిస్తున్న అధికారి

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు చేగొమ్మ విద్యార్థినులు

కూసుమంచి రూరల్, అక్టోబర్ 3: ఈ నెల 13, 14, 15 తేదీల్లో వనపర్తిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో సీనియర్ బాలికల విభాగం పోటీలకు కూసుమంచి మండలం చేగొమ్మ పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. కల్లూరులో మంగళవారం జరిగిన ఎంపిక పోటీల్లో చేగొమ్మ హైస్కూల్ విద్యార్థినులు కుక్క వర్ష, దొంతు ఉమామహేశ్వరి సీనియర్ బాలికల జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరిని చేగొమ్మ హైస్కూల్ హెచ్‌ఎం రాధాకృష్ణ, పీఈటీ కవిత, ఉపాధ్యాయులు అభినందించారు.


ఎంపికైన వర్ష, ఉమామహేశ్వరి

## అడవుల సంరక్షణపై పాఠశాల విద్యార్థులకు అవగాహన

ఎర్రుపాలెం, అక్టోబర్ 3: అటవీ శాఖ మధిర రేంజ్ ఆధ్వర్యంలోనూ 69వ అటవీ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెంలోని వివేకానంద హైస్కూల్, బనిగండ్లపాడు పాఠశాల విద్యార్థులను చొప్పకట్లపాలెం అటవీ ప్రాంతంలోని సీఏ ల్యాండ్ ఎస్‌ఆర్‌ఎల్‌ఐపీకు తీసుకెళ్లి అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ, జీవవైవిధ్యంపై అవగాహన కల్పించారు. అటవీ శాఖ అధికారులు విజయలక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలగణేశ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం


ఎర్రుపాలెం, అక్టోబర్ 3: మండలంలోని బనిగండ్లపాడు వేపచెట్టు సెంటర్‌లో శ్రీబాలగణేశ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం విజయ కోదండ రామస్వామి ఆలయ అర్చకులు వేదాంతం రాధాకృష్ణస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై ఎం.సురేశ్, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఏంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పంబి సాంబశివరావు, నాయకులు యన్నం సత్యనారాయణరెడ్డి, రామకోటేశ్వరరావు, మూల్పూరి శ్రీనివాసరావు, మొగిలి అప్పారావు, మర్రి భూమయ్య, నీలం రవి, శీలం నరేందర్‌రెడ్డి, బాల గణేశ్ సభ్యులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీ నియామకం పట్ల పీఆర్‌టీయూ హర్షం

తిరుమలాయపాలెం, అక్టోబర్ 3: ఎంతో కాలంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్న పీఆర్‌సీ కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షణీయమని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు టీ.సుదర్శనం, సీహెచ్.ప్రభాకర్ తెలిపారు. తిరుమలాయపాలెంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగులకు మధ్యంతర భృతి 5 శాతం కాకుండా 15 శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వనజీవి సమక్షంలో వన్యప్రాణుల వారోత్సవాలు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: అటవీ శాఖ అధికారులు, పాఠశాల విద్యార్థులు మంగళవారం పద్మశ్రీ డాక్టర్ వనజీవి రామయ్య సమక్షంలో తెల్దారుపల్లిలో వన్యప్రాణుల వారోత్సవాలను నిర్వహించారు. వన్యప్రాణుల ఆవశ్యకత గురించి ఆయా పాఠశాలల విద్యార్థులకు రామయ్య వివరించారు. అనంతరం వణ్యప్రాణులపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. శ్రీనివాసరావు, సురేశ్, దానియేలు, హరికృష్ణ, శాంతిసుధా, సుకుమారి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


విద్యార్థులు, అధికారులతో వనజీవి రామయ్య

# కేసీఆర్‌తోనే సొంతింటి కల సాకారం

- గృహలక్ష్మి లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించుకోవాలి
- మంజూరు పత్రాల పంపిణీలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ఎర్రుపాలెం, అక్టోబర్ 3: నిరుపేదల సొంతింటి కల సీఎం కేసీఆర్‌తోనే సాకారమవుతోందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు తమ సొంత స్థలాల్లో వెంటనే నిర్మాణాలు ప్రారంభించుకోవాలని సూచించారు. ఎర్రుపాలెం మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన.. మండల కేంద్రంలోని రైతువేదికలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి మండలంలో 500 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరుపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇస్తూ పేదలకు గూడు కల్పిస్తున్న సీఎం కేసీఆర్.. ఇప్పుడు స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే స్థోమత లేని వారి కోసం గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని వివరించార. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారు తమకు నచ్చిన రీతిలో ఇంటి నిర్మాణం చేసుకోవచ్చునని అన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం ఒక్కో విడతలో రూ.లక్ష చొప్పున మూడు విడతల్లో రూ.3 లక్షలను మ ంజూరు చేస్తుందని వివరించారు. అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు గుర్రం రామారావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, మస్తాన్‌వలీ, చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, బాలరాఘవరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, శ్రీనివాసరావు, భాస్కర్‌రెడ్డి, రామకోటేశ్వరరావు, మదన్మోహన్‌రెడ్డి, కృష్ణారావు, కృష్ణారెడ్డి, విజయబాబు, పురుషోత్తంరాజు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

# ఎమ్మెల్యేను ఎదుర్కొనే ధైర్యం లేకనే విమర్శలు: బీఆర్ఎస్

నేలకొండపల్లి, అక్టోబర్ 3: పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని ఎదుర్కొనే ధైర్యం లేకనే పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. ఇలాంటి పాలేరు ప్రజలు చూస్తూ ఊరుకోబోరని స్పష్టం చేశారు. నేలకొండపల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేలకొండపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కందాళపై పొంగులేటి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. జిల్లా రాజకీయాల్లో డబ్బు ప్రభావానికి కారకుడే శ్రీనివాసరెడ్డి అని విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులతోపాటు, సొంత నిధులతో అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే కందాళ చేస్తున్నారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని విమర్శిస్తే.. ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మరికంటి ధనలక్ష్మి, వజ్జా రమ్య, నంబూరి శాంత, నెల్లూరి లీలాప్రసాదు, సైదారెడ్డి, యెన్నబోయిన శ్రీను, శాఖమూరి సతీశ్, రాయపూడి నవీన్, భూక్యా సుధాకర్, శీలం వెంకటలక్ష్మి, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, వాజిద్, కనకప్రసాదు, మాదాసు ఆదాం పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య

# ‘కందాళ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం’


ఖమ్మం రూరల్, కూసుమంచి రూరల్ మండలాల్లో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న కందాళ సతీమణి, కుమార్తె

కూసుమంచి రూరల్, అక్టోబర్ 3: ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కందాళ ఉపేందరెడ్డి సతీమణి విజయమ్మ, కుమార్తె దీపిక పేర్కొన్నారు. కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం పర్యటించిన వారు.. ఆయా గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కూసుమంచి మండలం రావిచెట్టుతండా, లింగారం తండా, గట్టుసింగారం, గంగబండ తండా, మల్లేపల్లి, జక్కేపల్లి ఎస్సీకాలనీ, పెరికసింగారం, గోరీలపాడు తండా, జుజ్జుల్‌రావుపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన 14 మంది కుటుంబాలను ఎమ్మెల్యే కందాళ కుమార్తె దీపిక పరామర్శించి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వేముల వీరయ్య, ఆసిఫ్‌పాషా, చాట్ల పరుశురామ్, బానోత్ కిషన్, బానోత్ నాగేశ్వరరావు, రాయబారపు స్వాతి, మందడి పద్మారెడ్డి, వెంకటనారాయణ, నెల్లూరి వీరభద్రం, అజయ్‌బాబు, షేక్ అలీ, అలివేలమ్మ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఖమ్మం రూరల్ మండలంలో గుదిమళ్ల, వెంకటగిరి, కోటనారాయణపురం, గుర్రాలపాడు, మద్దులపల్లి, తెల్దారుపల్లి,పొన్నెకల్, తల్లంపాడు గ్రామాల్లో పర్యటించిన కందాళ సతీమణి విజయమ్మ.. వివిధ కారణాలతో ఆయా గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. కందాళ ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్త 32 కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, యండపల్లి వరప్రసాద్, బెల్లం ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన డీఎంహెచ్‌వో

నేలకొండపల్లి, అక్టోబర్ 3: నేలకొండపల్లి పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. 18 ఏళ్లు పైబడిన మహిళలకు కాన్సర్ సంబంధించిన పరీక్షలను నిర్వహించగా వాటిని డీఎంహెచ్‌వో తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది శ్రావణ్‌కుమార్, నాగమణి, నిరోశా, అనూష, ఉమామహేశ్వరి, చంద్రశేఖర్‌రావు, వీరన్న, నాగమణి, స్వాతి పాల్గొన్నారు.


వైద్యులకు సూచనలు ఇస్తున్న డీఎంహెచ్‌వో మాలతి

MOHAMMADIYA
INSTITUTIONS, Arempula, KHAMMAM.
Pharm.D, B.Pharm, M.Pharm, B.Ed. SEATS AVAILABLE
9848090091, 9989788088

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

PLOT FOR SALE



★ఖమ్మం, చిల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798
KMM

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.